క్లుప్తంగా

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

తుక్కుగూడ: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ సూచించారు. బుధవారం ఆయన మంఖాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆరుబయట చెత్త వేయవద్దని, ఇంటి ముందుకు వచ్చే చెత్త వాహన సిబ్బందికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాకి విలాస్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ సుమన్

తుక్కుగూడ: నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ రెడ్డిగళ్ల సుమన్ అన్నారు. బుధవారం సర్దార్‌నగర్ గ్రామంలో హెచ్ఎఫ్‌సీఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. ప్రజా సేవ చేయడానికి పరిశ్రమల నిర్వాహకులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పరిశ్రమ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి



ప్రిన్సిపాల్‌ను కలిసిన గ్రామస్తులు

కందుకూరు: పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని నేదునూరు గ్రామస్తులు ప్రిన్సిపాల్ విష్ణుప్రియను కోరారు. స్థానిక మోడల్ పాఠశాలలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను గ్రామస్తులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులు చదువులో ముందుండేలా చూడాలని, వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. కార్యక్రమంలో గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎండీ అఫ్జల్‌బేగ్, కల్యాణ్‌కార్ రూప్‌చందర్, సురేష్, దర్శన్, బాబు, గడిడె రాములు, రాములు, ఎండీ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంఈఓగా నర్సింహ



నర్సింహను సన్మానిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

కందుకూరు: ఇన్‌చార్జి ఎంఈఓగా హెచ్.నర్సింహ బుధవారం బాధ్యతలు చేపట్టారు. లేమూరు జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా పని చేసిన ఆయనను ఇన్‌చార్జి ఎంఈఓగా కందుకూరుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో అధికారికి స్వాగతం పలికారు. బదిలీపై వెళ్తున్న ఎంఈఓకు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సంస్థ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.బుగ్గరాములు, ఉపాధ్యాయులు చెన్నయ్య, లక్ష్మణ్‌నాయక్, శ్రీవాణి, రవి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఫ్రెషర్స్‌డే



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కందుకూరు: మండల పరిధి నేదునూరు మోడల్ స్కూల్‌లో బుధవారం ప్రిన్సిపాల్ విష్ణుప్రియ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్‌డే దేను ఘనంగా నిర్వహించారు. ఇంటర్ మొదటి ఏడాది, ఆరో తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులను స్వాగతిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంగరాజు, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, అధ్యాపకుడు రమేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల కోత.. వాహనదారుల వ్యథ!

- వర్షాలకు దెబ్బతిన్న రహదారులు
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు



తుమ్మలకుంటతండా-పడకల్ సింగిల్ రోడ్డు దుస్థితి

తలకొండపల్లి: కురుస్తున్న వర్షాలకు పట్టణ, గ్రామీణ ప్రాంత రోడ్లు అధ్వానంగా మారాయి. గోతులు ఏర్పడి, కోతకు గురై వాహనదారులకు చుక్కలు చూపెడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఒకే వరుస బీటీరోడ్లు ఉంటాయని, అవి ఇలా ధ్వంసమై ప్రమాదాలకు నిలయంగా మారాయని ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

వాహనదారుల భయాందోళన

కడ్తాల్-కల్వకుర్తి ప్రధాన (సింగల్‌రోడ్డు)లో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ ప్రధాన మార్గం మధ్యలో మండల పరిధి తుమ్మలకుంటతండా-పడకల్ గేట్ సమీపంలోని సింగిల్ రోడ్డు కోతకు గురైంది. మట్టి కొట్టుకుపోయి రోడ్డంతా గుంతలమయంగా మారింది. ఈ ప్రాంతం నుంచి హైదరాబాద్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, కల్వకుర్తి, శ్రీశైలం తదితర పట్టణాలు, పుణ్యక్షేత్రాలకు అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఇలా కోతకు గురైన రోడ్డుతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు.. ముందుకు సాగే మార్గం లేకపోవడంతో వాహనాలు అదుపు తప్పి బోల్తా కొట్టే ప్రమాదం ఉందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయించండి



భారీ వర్షాలకు రోడ్డుకు ఇరువైపులా మట్టి కొట్టుకుపోయి రోడ్డు కోతకు గురయింది. దీంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజారవాణాను దృష్టిలో ఉంచుకుని రోడ్లకు మరమ్మతు చేయించి, ప్రజల కష్టాలు తీర్చాలి.

– బక్కి కుమార్, మాజీ సర్పంచ్, చంద్రధన

హక్కులను కాలరాస్తున్న కేంద్రం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్
- లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపు



మాట్లాడుతున్న భూపాల్ తదితరులు

కందుకూరు: కేంద్ర ప్రభుత్వం దొంగచాటున నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి, కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో కందుకూరు, ఆమనగల్లు, తలకొండపల్లి, మహేశ్వరం మండలాల కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎనిమిది గంటల పని దినాల విధానాన్ని రద్దు చేసి, 12 గంటలు చేసేలా యత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30వ తేదీన చేపట్టనున్న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కవిత, మండల కన్వీనర్లు ఏర్పుల శేఖర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

- మత్స్యకారుల సదస్సులో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: మత్స్యకారులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇప్పటికే చెరువులు, కుంటలను కాపాడి ఉపాధిని పెంపొందించామని పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొరెంకల నర్సింహ అధ్యక్షతన బుధవారం పట్నంలో జరిగిన రాష్ట్ర సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. చేపల మార్కెట్, వృత్తి రక్షణ, కార్మికులకు జీవిత భద్రత తదితర అంశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ సాయికుమార్, ముదిరాజ్ రాష్ట్ర సొసైటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్‌పర్సన్ బర్ల మంగ, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు శంకర్, రవణమోని రాజు, చింతకింది జంగయ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువు సమీపంలో ఇళ్లను కూల్చొద్దు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం చిన్న, పెద్ద చెరువుల సమీపంలోని ఇళ్లను తొలగించవద్దని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి అక్కడి ప్రజలు విన్నవించారు. రెండు రోజుల క్రితం చెరువులను హైడ్రా అధికారులు పరిశీలించిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ ఏళ్లుగా నివాసముంటున్న ప్రజల్లో ఆందోళన మొదలయింది. ఈ నేపథ్యంలో క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే.. పేదల జోలికి రాకుండా చర్యలు తీసుకుంటామని, న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

గాన గంధర్వుడికి నివాళి



కందుకూరు: బాలు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అభిమానులు

కందుకూరు: ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని ఆయన అభిమాని, స్థానిక నాయకుడు బాలమల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో బాలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జంగారెడ్డి, ఎస్ఐ సైదులు మాట్లాడారు. ఎస్పీ లేని లోటు సంగీత ప్రియులతో పాటు సినీ ప్రపంచానికి ఎవరూ తీర్చలేనిదన్నారు. ఆయన పాటలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అభిమానులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, బాబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా.. సారథి స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు పాల్గొని బాలు చిత్రపటానికి నివాళి అర్పించారు. తెలుగువారి గుండెల్లో బాలు చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన పేర్కొన్నారు.

మహేశ్వరం ఎంఈఓగా విస్లావత్



మహేశ్వరం: మండల విద్యాధికారిగా విస్లావత్ కస్నా నాయక్ బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో బాధ్యతలు చేపట్టారు. విస్లావత్.. ఇంతకు ముందు కోళ్లపడకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి, పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి



సభ్యత్వాలు అందజేస్తున్న కార్పొరేటర్లు

మీర్‌పేట: దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని కార్పొరేటర్ పసునూరి భిక్షపతిచారి అన్నారు. బుధవారం మీర్‌పేట కార్పొరేషన్ 27వ డివిజన్ 177, 182 బూత్‌లలో పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్లాహిల్స్ కాలనీకి చెందిన పలువురికి పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ భీంరాజ్, నాయకులు రమేష్, భాస్కర్‌చారి, నారోజు అశోక్‌చారి, దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు శుభాకాంక్షలు

మహేశ్వరం: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ విస్లావత్ కస్నా నాయక్‌ను బుధవారం పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈఓకు సహాయసహకారాలు అందజేస్తామని వెల్లడించారు. ఇందులో సంఘం మండల అధ్యక్షుడు మునావత్ జానకిరాం, గౌరవ అధ్యక్షుడు వీఎల్.ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌర జంగయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రాములు, యాదయ్య, శ్రీదేవి, ఉపాధ్యాయులు పాండు రంగం, సూర్య, పాండు, శంకర్ నాయక్, బాలీశ్వర్, మహేశ్ కుమార్, పవన్, రాజేష్, కృష్ణ, సురేష్, బాలరాజ్, గోపాల్, సూజత, అనంత లక్ష్మీ పలువురు పాల్గొన్నారు.



విద్యాధికారికి పుష్పగుచ్ఛం అందజేసిన పీఆర్‌టీయూటీఎస్ నాయకులు

విద్యార్థులకు కిట్ల పంపిణీ



చిన్నారులకు కిట్లు అందజేస్తున్న కార్పొరేటర్ శోభ, డీఆర్‌డీఓ డైరెక్టర్ వేణుగోపాల్

బడంగ్‌పేట్: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా డీఆర్‌డీఓ డైరెక్టర్ ఆర్.వేణుగోపాల్ చిన్నారుల పట్ల ఉదారతను చాటుకున్నారు. 29వ డివిజన్ అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 150 విద్యార్థులకు టిఫిన్ బాక్స్ బ్యాగులు, ఇతర వస్తువులు అందచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శోభ, ప్రధానోపాధ్యాయుడు ధనుంజయ్‌గౌడ్, డీఆర్‌డీఓ ఏఓ పీఆర్‌ఓ ఎం.బాలసుబ్రహ్మణ్యం, నరేందర్‌రెడ్డి, సత్యనారాయణ, మణెమ్మ, రఘుపతి, యాదయ్య, మల్లేశ్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, ట్రాన్స్‌కో అధికారులు తదితరులు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి చల్లంపల్లి, వంపుగూడ గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు కసిరెడ్డిని కలిశారు. వర్షం పడితే ఇళ్ల ఎదుట నీరు నిలిచి ఇబ్బందిగా ఉంటుందని ఆయనకు విన్నవించారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదని, రోడ్డు పక్కన మురికి కాలువ నిర్మించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని కోరారు. అనంతరం చల్లంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ శాఖ ఏడీ శ్రీనివాస్, ఏఈ నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా నాయకులు సురేందర్‌రెడ్డి, నాయకులు బీచ్యానాయక్, మల్లేశ్ యాదవ్, పర్వతాలు, తిరుపతిరెడ్డి, అశోక్, వినయ్, అడ్వకేట్ గణేశ్‌గౌడ్, రామకృష్ణ, అశోక్, హన్మానాయక్, నరేశ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, గోపి, హీరాసింగ్, జవహర్, రమేశ్‌గౌడ్, యాదయ్య, ఇమ్రాన్, అజీం తదితరులు ఉన్నారు.

30న లేబర్ కమిషనరేట్ ముట్టడి



సమావేశంలో మాట్లాడుతున్న భూపాల్

తుర్కయంజాల్: కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న నిర్వహించనున్న చలో లేబర్ కమిషనరేట్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ కోరారు. బుధవారం రాగన్నగూడలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ వర్కర్స్, ఔట్ సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ మాట్లాడుతూ.. ప్రైవేటు, ప్రభుత్వం రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. 8 గంటల పని దినాన్ని అమలు చేసి, అదనపు వేతనాలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డి.కిషన్, జిల్లా సహాయ కార్యదర్శి డి.జగదీష్, వై.స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ రాములు, ఎల్లేష్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారులకు సన్మానం

ఇబ్రహీంపట్నం: బదిలీపై వెళ్తున్న ఎలిమినేడు, కొంగరకలాన్ ప్రాంతీయ పశువైద్యాధికారులు సురేష్‌బాబు, సురేందర్‌లను బుధవారం పట్నం పశువైద్య సిబ్బంది ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. కొత్తగా వచ్చిన డాక్టర్లు ఆనంద్‌రెడ్డి, సరితలను సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బదిలీ అయిన సురేష్‌బాబు మాట్లాడుతూ తమకు సహకరించినట్లుగానే.. కొత్తగా వచ్చిన వారికి సహకరించాలని అధికారులు, సిబ్బంది, రైతులను కోరారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు సుధ, నాగమణి, రేఖ పశువైద్య సిబ్బంది కవిత, పురుషోత్తం, ప్రసూన, చైతన్య, దేవమ్మ, సౌమ్య, సదానందం, సర్వర్, ప్రవీణ్, అరుణ, నారాయణ, గోపాల మిత్రులు జగన్, నర్సింహ్మ, వెంకట్‌రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్‌లో పీహెచ్‌సీ ఏర్పాటు చేయండి

తలకొండపల్లి: మండల పరిధి వెల్జాల్ గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని ఆ గ్రామస్తులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో ఆయనకు వినతిపత్రం అందజేశారు. వెల్జాల్ చుట్టూ 15 గ్రామాలు, సుమారు 20 వేల జనాభా ఉంటుందని పేర్కొన్నారు. స్థానికంగా ధర్మాస్పత్రి లేక, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మంజూరు చేయాలని విన్నవించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, అజీజ్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచండి



డీసీఓ సుధాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వెంకటేశ్‌గుప్తా

- డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్: ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచి, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా కోరారు. బుధవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్(డీసీఓ)గా బాధ్యతలు చేపట్టిన సుధాకర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీఏసీఎస్ పరిధి రైతుల సమస్యలను వివరించారు. అక్టోబర్ నెల మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు సహకరించాలని డీసీఓను కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ దెవేందర్, సిబ్బంది పద్మాకర్‌రెడ్డి ఉన్నారు.

బీసీ మహాధర్నాను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ నేతలు

కడ్తాల్: బీసీ మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి మూడరవి ఆధ్వర్యంలో మహాధర్నా వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ హక్కుల సాధనకోసం బీసీలు ఐక్యంగా, పార్టీలకు అతీతంగా ఉద్యమించాలని కోరారు. ఈ నెల 28న కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రం తెలంగాణ తల్లి అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు సకల జనులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మండల ప్రధాన కార్యదర్శి రవి, మాజీ ఎంపీటీసీ గోపాల్, నాయకులు మల్లేశ్‌గౌడ్, ఆంజనేయులు, రామకృష్ణ, శేఖర్, వెంకటేశ్, మల్లేశ్, మైసయ్య, రాజేశ్, లింగం, యాదయ్య తదితరులు ఉన్నారు.

అప్పుచేసి అభివృద్ధి చేశాం..

- పదవీ కాలం ముగిసినా బిల్లులు రాలేదు
- సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు
- ఎంపీ ఈటలకు సంఘం నాయకుల వినతి



ఎంపీ ఈటలకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌ల సంఘం నాయకులు

కడ్తాల్: 'పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని తమవంతు కృషి చేశాం. 2019–24 తమ హయాంలో సొంత డబ్బులతో పాటు.. అప్పులు చేసి అభివృద్ధి చేశాం. కానీ పదవి కాలం ముగిసి ఏడు నెలలు అయినా నేటికీ బిల్లులు అందలేదు' అని సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఈటల రాజేందర్‌కు సంఘం నాయకులతో కలిసి వినతిప్రతం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. బిల్లులు రాక.. వ్యాప్తంగా 12,769 జీపీ సర్పంచ్‌లు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

అప్పు తీర్చలేక ఆత్మహత్యలు

గ్రామాల అభివృద్ధి కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గూడూరు ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయాన్ని అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వాపోయారు. సమస్యను గవర్నర్‌కు వివరించినట్లు వెల్లడించారు. అదే విధంగా పారిశుధ్య కార్మికులకు జీతాలు అందడం లేదని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములైన సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయించి, న్యాయం చేయాలని విన్నవించారు. దీనికి స్పందించిన ఎంపీ.. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ముథోల్ రాజేందర్, మాట్ల మధు, తోటకురి బీరప్ప, పంబ కరుణాకర్, సముద్రాల రమేశ్ ఉన్నారు.